“బంగారానికి బదులుగా వెండి అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; అలాగే గోధుమలకు బదులుగా గోధుమలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; బార్లీ గింజలకు బదులుగా బార్లీ గింజలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే

– అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది.”

మాలిక్ ఇబ్న్ ఔస్ ఇబ్న్ అల్-హదథాన్ ఉల్లేఖన: “(దీనార్లకు బదులుగా) దిర్హమ్’లను మార్పిడి చేసేవారు ఎవరైనా ఉన్నారా?” అంటూ నేను అక్కడ ప్రవేశించినాను. అక్కడ తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్, ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హుమా) ఉన్నారు. తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) ఇలా అన్నారు: “ముందు నీవు తెచ్చిన బంగారాన్ని చూపించు, కొద్దిసేపటి తరువాత తిరిగిరా, అప్పుడు నా సేవకుడు నీకు వెండి నాణాలను ఇస్తాడు”. అది విని ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు) ఇలా అన్నారు: “అల్లాహ్ సాక్షిగా (చెబుతున్నాను) ఇది సరికాదు. నువ్వు ఇప్పుడే అతనికి వెండి నాణాలను ఇవ్వు, లేదా అతని బంగారం అతనికి తిరిగి ఇచ్చివేయి, ఎందుకంటే, నిశ్చయంగా రసూలల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “బంగారానికి బదులుగా వెండి అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; అలాగే గోధుమలకు బదులుగా
గోధుమలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; బార్లీ గింజలకు బదులుగా బార్లీ గింజలు అక్కడికక్కడే మార్పిడి చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది; ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను అక్కడికక్కడే మార్పిడి
చేసుకోకపోతే – అది ‘రిబా’ (వడ్డీ) అవుతుంది.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

‘తాబయీ’ అయిన మాలిక్ ఇబ్న్ ఔస్ ఇలా తెలియ జేస్తున్నారు: తన వద్ద బంగారు దీనార్లు ఉన్నాయని, తాను వాటిని వెండి దిర్హంలతో మార్పిడి చేయాలనుకున్నానని, అపుడు తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) తనతో ఇలా అన్నారు: “ముందుగా నీ దీనార్లను నాకు ఇవ్వు, నన్ను పరిశీలించనివ్వు”. ఆయన వాటిని పరిశీలించిన తరువాత వాటిని కొనడానికి నిశ్చయించుకుని అతనితో ఇలా అన్నారు: “ప్రస్తుతం నా సేవకుడు లేడు, అతడు వచ్చిన తరువాత నీకు దిర్హంలను ఇస్తాను. నీవు వెళ్ళి తరువాత రా”. అది విని అక్కడే ఉన్న ఉమర్ ఇబ్న్ అల్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు) ఈ లావాదేవీ బేరాన్ని ‘ఇది సరికాదు’ అంటూ ఆక్షేపించినారు. అల్లాహ్ సాక్షిగా ఒట్టు పెట్టుకుని తల్హా ఇబ్న్ ఉబైదుల్లాహ్ (ర) తో అప్పటికప్పుడే అతనికి వెండి దిర్హంలను చెల్లించమని, లేదా అతని బంగారు దీనార్లు అతనికి తిరిగి ఇచ్చివేయమని చెప్పి, అందుకు కారణాన్ని ఇలా వివరించినారు: ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బంగారానికి బదులుగా వెండి, లేదా వెండికి బదులుగా బంగారం మార్పిడి చేసుకునే లావాదేవీ వ్యవహారంలో వాటిని అక్కడికక్కడే (ఉన్న చోటునే) మార్పిడి చేసుకోవాలి, లేకపోతే అది వడ్డీ

ఆధారిత లావాదేవీ వ్యవహారం అవుతుంది, అది హరాం. మరియు ఆ లావాదేవీ వ్యవహారం చెల్లుబాటు కానిది అవుతుంది. వెండికి బదులుగా బంగారం అమ్మబడదు, అలాగే బంగారానికి బదులుగా వెండి అమ్మబడదు – అవి ఉన్నచోటునే (అక్కడికక్కడే) మార్పిడి చేసుకోబడితే తప్ప. అంతేకాకుండా, గోధుమలకు బదులుగా గోధుమలను, బార్లీకి బదులుగా బార్లీని, మరియు ఖర్జూరాలకు బదులుగా ఖర్జూరాలను విక్రయించరాదు; అయితే అవి తూగిన బరువుకు సమానంగా ఇవ్వబడితే తప్ప, లేక కొలిచిన కొలతకు సమానంగా కొలిచి ఇస్తే తప్ప మరియు అవి వెంటనే, అక్కడికక్కడే ఇచ్చివేయబడాలి (చేతులు మారాలి); అలాకాకుండా కొద్దికాలం వాయిదా తరువాత చెల్లించేలా విక్రయించుట చేయరాదు.

http://sunnah.global/hadeeth/te/show/5889